వీపనగండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గద్వాల అంబేద్కర్‌చౌక్‌లో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శ్రీరంగాపురంలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గట్టు బస్టాండ్ వద్ద ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మల్దకల్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రైతుభరోసా ఇవ్వాల్సిందే..

- అన్నదాతలు, బీఆర్ఎస్ నాయకుల డిమాండ్
- ఊరురా సీఎం దిష్టిబొమ్మలు దహనం

కేటీదొడ్డి, అక్టోబర్ 20 : ఎట్టి పరిస్థితిలో రైతులకు రైతు భరోసా ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ నాయకులు నిరసన చేస్తూ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండలకేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు నక్కరవి మాట్లాడుతూ వానకాలం రైతుభరోసాను ఎగ్గొట్టి రైతుల నోట్లో రేవంత్‌రెడ్డి మట్టి కొట్టాడని మండిపడ్డారు. వానకాలం రైతు భరోసా ఇవ్వాల్సిందేనని..లేదంటే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడే ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కృష్ణ, రవి, గోవింద్, జగదీశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలన్నీ బూటకం

గద్వాల, అక్టోబర్ 20 : ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులు, ప్రజలకు చేతకాని హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయలేక మోసం చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు డాక్టర్ కురువ విజయ్‌కుమార్ ఆరోపించారు. వానకాలం పంటకు సంబంధించి రైతు భరోసా రైతులకు ఇవ్వలేమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు శనివారం విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌక్‌లో రైతులతో కలిసి ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలన్నీ ఓ బూటకమని తెలిపారు. రైతులకు వానకాలం రైతు భరోసా ఇచ్చే వరకు బీఆర్ఎస్ తరపున రైతుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, అక్టోబర్ 20 : రైతు భరోసా ఎగ్గొటిన కాంగ్రెస్ ప్రభుత్వ చర్యకు నిరసనగా బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మేరకు బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు ఆదివారం మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరశురాముడు, రాజు నాయుడు, రాము, నర్సింహులు, బ్రహ్మ, విష్ణు, నాగరాజు, ఆంజనేయులు, భాస్కర్‌రెడ్డి, శివన్న, పాండు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న సీఎం తప్పకోవాలి

అయిజ, అక్టోబర్ 20 : రైతులను మోసం చేసి నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని మున్సిపల్ చైర్మన్ దేవన్న డిమాండ్ చేశారు. ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో అయిజ పట్టణంలోని కర్నూల్ చైరస్తాలో బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. రైతు భరోసా ఇప్పట్లో అందజేయడంలేదని వ్యవసాయ మంత్రితో ప్రకటనలు చేయడం సిగ్గుచేటన్నారు. అనంతరం బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేసేందుకు వెనుకాడుతున్న ప్రభుత్వం మూసీ నది సుందరీకరణకు రూ.లక్షన్నర కోట్లు ఎక్కడికెళ్లి వస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని కర్నూల్ చౌరస్తాలో రైతు భరోసా నిధులు విడుదల చేసే దిలేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రకటన చేయడంతో నిరసనగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ నాయకులు యత్నించారు. పోలీసులు కల్పించుకుని దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకుల నుంచి స్వాధీనం చేసుకుని పోలీస్ వాహనంలో తీసుకెళ్లారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మాజీ సభ్యుడు చాంద్ నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉసేని, వెంకటేశ్, ఆంజనేయులు, మహేశ్, బీఆర్ఎస్వీ టౌన్ మాజీ అధ్యక్షుడు వీరేశ్, జోగుళాంబ ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ రమేశ్, నాగేశ్ పాల్గొన్నారు.

మోసం చేయడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య

ఆత్మకూరు, అక్టోబర్ 20 : రైతులను, ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నెతో పెట్టిన విద్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆదివారం మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నేతలు మాట్లాడారు. రైతులను నట్టేట ముంచితే కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, రైతు బంధు సమితి నాయకుడు వీరేశలింగం, నాయకులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

అధికారం కోసం .. చేతకాని హామీలు

అమరచింత, అక్టోబర్ 20 : అసెంబ్లీ ఎన్నికల ముందు అధికారం కోసమే కాంగ్రెస్ చేతకాని హామీలు ఇచ్చిందని ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ విమర్శించారు. మంత్రి తుమ్మల వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఆదివారం మండలకేంద్రంలోని పాతబస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు, పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిన్నబాల్‌రాజు, మున్సిపల్ కౌన్సిలర్ లేనిన్, కో ఆప్షన్ సభ్యులు షాన్‌వాజ్‌ఖాన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హోటల్ రాజేశ్, శ్రీనివాసులు, పురుషోత్తం, మైనార్టీ సెల్ నాయకులు ఎండీ నబి ఉన్నారు.

వీపనగండ్ల మండలంలో

వీపనగండ్ల, అక్టోబర్ 20 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు..కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు భరోసా మోసపూరిత వైఖరికి నిరసనగా.. బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో.. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అభిలాష్‌రావు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ శ్రేణులను కలిసి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తూంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్‌గౌడ్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు ముంత మల్లయ్య, కొల్లాపూర్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా, మాజీ సర్పంచ్ రామేశ్వర్ రావు, బీఆర్ఎస్ మండల నాయకులు ఏటూరి కురుమయ్య, వేణు మాధవరెడ్డి, రాజు, నారాయణరెడ్డి, శివ, శేఖర్, సమీర్, మహేశ్, మౌలాలీ, కుర్మయ్య పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, అక్టోబర్ 20: రైతులను మోసం చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని పెబ్బేరు మండల బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు జరుగుతున్న మోసాలకు నిరసనగా ఆదివారం ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పెబ్బేరులో రాస్తారోకో నిర్వహించి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు, పట్టణ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పెద్దింటి వెంకటేశ్, శంకర్‌నాయుడు, విశ్వరూపం, గోపిబాబు, ఎల్లారెడ్డి, మజీద్, మధు, వెంకటేశ్, రాజశేఖర్, ఎల్లయ్య, పార్వతి, వేణు, వీరస్వామి, యాదగిరి, సత్తార్, ముజీబ్ పాల్గొన్నారు.

శ్రీరంగాపురంలో ధర్నా..

శ్రీరంగాపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ధర్నా చేపట్టింది. సీఎం రేవంత్ రెడ్డి రైతులకిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమలో నాయకులు జగన్నాథం నాయుడు, పృథ్వీరాజు, గౌడానాయక్, సుదర్శన్‌రెడ్డి, వెంకటస్వామి, సత్యంయాదవ్, ఆరీఫ్, వెంకటేశ్‌నాయుడు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఏదీ చేతగాదు

గట్టు, అక్టోబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏదీచేతగాదని బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, రామునాయుడు, రాజు నాయుడు స్పష్టం చేశారు. వానకాలంలో రైతుభరోసా ఇవ్వబోమని మంత్రి తుమ్మల ప్రకటించిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు బస్టాండ్ కూడలిలో ప్రభుత్వానికి వ్యతిరేకం గా ఆదివారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ సీఎం దిష్టిబొమ్మను దహనం చేయడానికి నాయకులు ప్రయత్నించగా పోలీసులు లాక్కొన్నారు. దీంతో శ్రేణులు బస్టాండ్ కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు వెంకటేశ్, రామునాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో జయసింహా రెడ్డి, తిమ్మప్పగౌడ్, బాసుగోపాల్, భాస్కర్, వీరేశ్, బాసు బొజ్జయ్యనాయుడు, సామేల్, కృష్ణ, రవి, ఆంజనేయులు, గురుస్వామి పాల్గొన్నారు.

గోపాల్ పేట మండలంలో..

గోపాల్‌పేట, అక్టోబర్ 20 : రైతులకు ఇవ్వాల్సిన వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు, రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్‌రాజు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు తిరుపతి యాదవ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ శ్రీనివాసులు నాయకులు మతీన్, మణ్యెం నాయక్, రాజేశ్‌గౌడ్, శరత్‌బాబు, సురేందర్, కాశీనాథ్, శేషిరెడ్డి, మనేశ్, యాదగిరి, రవి, శ్రీనివాసులు, దామోదర్, వెంకటయ్య, రాములు, ఇంద్రకుమార్, గోపాల్, అమ్రునాయక్, జహంగీర్, కృష్ణయ్య, నారాయణరావు, కృష్ణారావు, రాంబాబురావు, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, సురేశ్ రాంగోపాల్‌రెడ్డి, రాజు, నర్సింహ, రాజు, లాలు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

రేవల్లి ,అక్టోబర్ 20: రైతుల భరోసా నిధులు ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా బీఆర్ఎస్ నాయకులు ఆదివారం మండలకేంద్రంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రాములు, మాజీ ఎంపీపీ సేనాపతి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రాములు, శివరాంరెడ్డి, శ్రీశైలం, రమేశ్, భాస్కర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుర్మయ్య, చిన్నభీమయ్య, బోడ రాములు, లింగస్వామి, రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, అక్టోబర్ 20 : రైతుభరోసాను ఎగ్గొటిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగేంద్రంయాదవ్, సేనాపతి, కురుమూర్తి, సురేశ్‌కుమార్, పురుషోత్తంరెడ్డి, బాల్‌రెడ్డి, రాములు తదితరులు ఉన్నారు.

ఖిల్లాఘణపురం మండలంలో ..

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 20 : మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య ఆధ్వర్యంలో ఆదివారం సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెనెక్కి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు ఉన్నారు.

ఆత్మకూరులో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

కేటీదొడ్డిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అమరచింతలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు

పెబ్బేరులో రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఖిల్లాలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అయిజలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ శ్రేణులు

గోపాల్‌పేటలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రేవల్లిలో సీఎం దిష్టిబొమ్మతో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దమందడిలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ

యూసుఫ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మదనాపురం, అక్టోబర్ 20: అనారోగ్యంతో కుటుంబ సభ్యులను కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మనోధైర్యంగా ఉండాలని వారికి బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దంతనూరు మాజీ సర్పంచ్ అత్తమ్మ అక్కమ్మ ఇటీవలే అనారోగ్యంతో, అజ్జకొల్లు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శాంతమూర్తి తల్లి పార్వతమ్మ ఆదివారం అనారోగ్యంతో , అలాగే మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త యూసుఫ్ మూడురోజుల కిందట మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మండల నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య,మాజీ కో ఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, బీఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్, బాలకృష్ణ, మనోజ్, సలీం, రఫీక్ తదితరులు ఉన్నారు.

తక్కశిలలో కార్యకర్త మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

గద్వాల (ఉండవెల్లి) అక్టోబర్ 20 : మండలంలోని తక్కశిల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రాంబాబు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు ఆదివారం గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుం బ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట పీఏసీసీఎస్ చైర్మన్ గజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు చాంద్‌బాషా తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 20 : ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టుబడిన ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం మేరకు ఆదివారం తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో కొండపేట, ఎర్రవల్లి సమీపంలో రెండు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ఆపి ఇసుక రవాణాకు సంబంధించిన పత్రాలు లేకపోవడంతో వాహనాలను స్టేషన్ తరలించినట్లు తెలిపారు. అనంతరం ట్రాక్టర్ డ్రైవర్లు, యాజమానులపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెరుకు రైతుల సంఘం అధ్యక్షుడిగా రాజన్న

అమరచింత, అక్టోబర్ 20 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల చెరుకు రైతుల సంఘం అధ్యక్షుడిగా మూడోసారి అమరచింతకు చెందిన కంకలి రాజన్నను ఎన్నుకున్నట్లు చెరుకు రైతులు తెలిపారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ శనివారం కొత్తకోట పట్టణంలో జరిగిన ఉమ్మడి జిల్లాల చెరుకు రైతుల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడిగా తనతో పాటు ఉపాధ్యక్షులుగా ఆత్మకూర్‌కు చెందిన వాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మస్తీపూర్‌కు చెందిన రవి, కోశాధికారిగా చంద్రసేనరెడ్డి, సభ్యులుగా మరో పదిమందిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

కార్యకర్తలు అధైర్యపడొద్దు

- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

మల్దకల్, అక్టోబర్ 20 : నియోజకవర్గంలో అన్ని మండలాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారని పార్టీ బలంగా ఉందని కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ 10నెలలలోనే రాష్ట్ర ప్రజలు, రైతులు కాంగ్రెస్ పాలన చూశారని ఇప్పటికే ప్రతిఒక్కరు కూడా ప్రభుత్వంపై విరక్తి చెందారన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. నియోజకవర్గానికి కొత్త నాయకుడు వస్తాడని ముందుండి అన్ని విధాలుగా నడిపిస్తాడన్నారు. అందుకని ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయాలపై ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వ హించాలన్నారు. పార్టీ ఎప్పుడు ఏ పని అప్పగించినా కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు బాసు హన్మంతు నాయుడు, శేఖర్‌నాయుడు, పరశు, తిరుమల్, ఇతర గ్రామాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

మల్దకల్/పాన్‌గల్/ఖిల్లాఘణపురం, అక్టోబర్ 20: జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో వివిధ మండలాల్లో బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. మల్దకల్ మండలంలోని కుర్తి రావుల చెర్వు గ్రామానికి చెందిన పటేల్ రామచంద్రారెడ్డి ఇటీవలే కారు ప్రమాదంలో మృతిచెంచగా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మృతుడి తల్లిదండ్రులు పటేల్ అరుణ, ప్రభాకర్‌రెడ్డిని పరామర్శించారు. అలాగే పాన్‌గల్ మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇటీవల గుండెపోటుకు గురై చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు నల్లమాది రవీందర్‌రెడ్డికి ఇటీవల రోడ్డు ప్రమాదంలో చేతి మణికట్టు విరిగిపోయింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన వెంట జోగుళాంబ గద్వాల జిల్లా నాయకులు బాసుహన్మంతు నాయుడు, పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, పరశురాముడు, శేఖర్ నాయుడు, తిరుమల్ నాయుడు, మోనేశ్ వనపర్తి నాయకులు వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, రాజేశ్వర్‌రెడ్డి, గౌడ్‌నాయక్, పెద్దాముకుల రవి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్‌లో కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

వనపర్తి టౌన్, అక్టోబర్ 20: నీట్‌లో మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థులకు టీఎస్‌యూటీఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించారు. ఆత్మీయ అభినందన సభలో పలువురు ఉపాధ్యాయ పిల్లలు, ఆటో కార్మికుడి కూతురును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్ గౌడ్, కృష్ణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు కష్టపడి తమ పిల్లలను చదివించి వైద్య రంగానికి అందించడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబర్చి అణిముత్యాలుగా వెలుగొందాలని వారిని అభినందించారు. మెడిసిల్ పూర్తి చేసి పేద ప్రజల అభ్యున్నతి కోసం, దేశానికి సేవలు అందించాలని కోరారు. అనుకున్న లక్ష్యం వైపు పయనించాలని పిలుపునిచ్చారు. మెడిసిన్ సాధించిన అఖిల్, కృతిక, వికాస్, శశికిరణ్, వర్షిత, సోమ కీషిఖర్షిని, శ్రీ అక్షయ, తరుణ్‌కుమార్, శ్రీవాస్తవలను శాలువా, బొకేలతో సన్మానించారు. అనంతరం మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంఈవోలు శ్రీనివాస్‌గౌడ్, మద్దిలేటి, శ్రీనివాసులు, జీహెచ్ఎంలు గణేశ్, శంకరగ్‌గౌడ్, సెక్టోరియల్ అధికారి శేఖర్, ఉద్యోగ పెన్షన్‌దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్‌గౌడ్, రాజారాంప్రకాశ్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వనపర్తి టౌన్, అక్టోబర్ 20: వనపర్తి పట్టణంలోని కొత్తకోట రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల స్థానాలో కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాజయ్యగౌడ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. వల్లభ్‌నగర్, కేడీఆర్ నగర్, రాంనగర్ కాలనీ, బసవన్నగడ్డ, బ్రహ్మంగారి వీధి, సుభాష్‌వాడ, పాత బస్టాండ్, రాజీవ్‌చౌక్, అంబేద్కర్ చ